మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 32 | బుధవారం | 02 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## జిల్లాలోని 2,36,640 మందికి రూ.102.89 కోట్ల పెన్షన్లు పంపిణీ



3లో..

### డీకే శివకుమార్‌కు

## 100 మంది ఎమ్మెల్యేల మద్దతు

### - హైకమాండ్‌కు ఎమ్మెల్యే హెచ్చరిక



మన గళం డెస్క్ :
కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్, సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారని సమాచారం. ఈ క్రమంలో అక్టోబర్‌లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని కొందరు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా కర్ణాటక పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన పార్టీ ఎమ్మెల్యేలతో కూడా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ గందరగోళం 2లో..

### ఢిల్లీ ప్రభుత్వం

## సంచలన నిర్ణయం!

### - కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంక్‌లలో ఇంధనం నిలిపివేత
### - 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలు, 10 ఏళ్లు పైబడిన డీజిల్ వాహనాలకు..

2 లో..



మన గళం, న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ముందంజలో ఉన్న దేశ రాజధాని ఢిల్లీలో వాహన కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం చర్యలను ముమ్మరం చేసింది.



### భారత వైమానిక

## దళానికి కొత్త శక్తి

### - త్వరలో అగ్ని-5 మిసైల్ నాన్-న్యూక్లియర్ వెర్షన్

మన గళం, న్యూఢిల్లీ : భారత రక్షణ వ్యవస్థలో సమర్థవంతమైన 'అగ్ని' సిరీస్ క్షిపణుల్లో సరికొత్త వెర్షన్ అందుబాటులోకి రానుంది. అగ్ని-1 నుంచి అగ్ని-5 వరకు ఇప్పటికే వేర్వేరు వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. అగ్ని-1 రేంజ్ 700 కి.మీ నుంచి 1,200 కి.మీ వరకు ఉంటే.. అగ్ని-5 క్షిపణి 5,000 నుంచి 8,000 కి.మీ దూరంలోని లక్ష్యాలను చేధించగల సామర్థ్యంతో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిగా పేరుగాంచింది. ఇప్పుడు తాజాగా 2లో..

### జగన్‌కు హైకోర్టులో

## తాత్కాలిక ఊరట



### - సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్
### - జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

మన గళం, అమరావతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై 2 లో..



### పథకాల అమలుకు

# కట్టుబడి ఉన్నాం

### - తూర్పుగోదావరి జిల్లాలో పింఛన్ల పంపిణీ
### - ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి
### - ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ



మన గళం, మలకపల్లి :
ప్రతి నెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందంటే, దానికి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా మలకపల్లిలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక'లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు, లబ్ధిదారులకు పింఛన్లు సక్రమంగా అందని దుస్థితి ఉండేదని విమర్శించారు. తమ 2 లో..


### కొత్త స్పోర్ట్స్ పాలసీకి

## కేంద్ర కేబినెట్ ఆమోదం



### - ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్
### - తయారీ రంగంలో ఉపాధిని పెంచడం లక్ష్యం

మన గళం, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ రూ.3 లక్షల కోట్లకుపైగా విలువైన చారిత్రాత్మక కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణ్ మీడియాతో మాట్లాడుతూ, ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం, పరిశోధన అభివృద్ధి-ఆవిష్కరణ పథకం, జాతీయ క్రీడా విధానం-2025, తమిళనాడులో పరమకుడి-రామనాథపురం జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడానికి ఆమోదం తెలిపినట్లు 2 లో..



### ఏపి భాజపా అధ్యక్షుడు

## మాధవ్‌తో భేటీ

### -హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర



మన గళం, కర్నూలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పి.వి.ఎన్. మాధవ్‌తో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర భేటీ అయ్యారు. మంగళవారం విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అధ్యక్షుడిని కలిశా రు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. బాల్యం నుంచి ఆర్.ఎస్. ఎస్.లో స్వయం సేవకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి, రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన ఆనక అంచలం చలుగా ఎదిగి, పార్టీ బలోపేతానికి, పటిష్టతకు అహరహం శ్రమించి, అధిష్టానం మెప్పు పొందారని కొనియాడారు. భాజపా రాష్ట్ర సారథిగా ఆయన సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో భాజపా నాయకులు శ్రీరామ్, లోకేష్, కోటి, తదితరులున్నారు.

### ఏపీ, తెలంగాణ బీజేపీ

## కొత్త చీఫ్‌లకు అభినందనలు

### - ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్
### - తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు





మన గళం, అమరావతి : ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనకు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నూతన బాధ్యతల్లో రాణించాలని కోరుకుంటున్నాను. కూటమిలోని మూడు పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడదాం' అని ఆయన పేర్కొన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం యొక్క ప్రాధాన్యతను ఆయన తన సందేశంలో స్పష్టం చేశారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇరువురు నేతలకు అభినందనలు 2లో..



### వారి కళ్లలో ఆనందమే

## మా సంతోషం

### - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ

మన గళం, నెల్లూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. జిల్లాలోని మన్సూర్ నగర్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ ఇంటింటికీ వెళ్లి వృద్దులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీ పెద్ద పండుగలా పింఛన్ల పంపిణీ 2లో..

# డీకే శివకుమార్‌కు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు

**మొదటి పేజీ తరువాయి** వేళ ఉప ముఖ్యమంత్రి డీకేకి సన్నిహితుడిగా పేరొందిన ఓ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మెజారిటీ ఎమ్మెల్యేలు 'మార్పు' కోరుకుంటున్నట్లు చెప్పారు. దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. 'నేను ఒక్కడిని కాదు.. మెజారిటీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి మార్పు కోరుకుంటున్నారు. 100 మందికిపైగా ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నారు. వారిలో చాలా మంది మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. మంచి పాలన కోరుకుంటున్నారు. సిద్ధరామయ్యను తొలగించి.. డీకే శివకుమార్‌ను సీఎంని చేయాలి. ఆయన పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి అందరూ చూశారు. అందుకే మోజారిటీ ప్రజలు ఆయన్నే సీఎంగా కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశం గురించి నేను సుర్జేవాలాతో మాట్లాడతాను. ఇప్పుడు మార్పు జరగకపోతే.. 2028లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని నిలుపుకోలేదు. ప్రస్తుతం పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సీఎం మార్పు చాలా అవసరం' అని అన్నారు.

# ఢిల్లీ ప్రభుత్వం సంచలన నిర్ణయం!



ఢిల్లీలో ఇక కాలం చెల్లిన పాత కార్లు, వాహనాలకు పెట్రోల్ బంక్‌లలో ఇంధనం పోయడాపకపి నిలిపివేసింది. ఢిల్లీ వాయు కాలుష్యంలో వాహన కాలుష్య తీవ్రత అధికంగా ఉండటంతో ఢిల్లీ ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలు , 10 ఏళ్లు పైబడిన డీజిల్ వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయడం నిలిపివేశారు నిర్వాహకులు. ఢిల్లీ వ్యాప్తంగా సుమారు 60లక్షల వరకు కాలం చెల్లిన వాహనాలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటి కారణంగా కాలుష్యం పెరుగుతుండడంతో దానిని నియంత్రించేందుకు ప్రభుత్వం ఇంధన నిషేధ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఇంధన నిషేధాన్ని అమలు చేయడానికి, రవాణా శాఖ డేటాబేస్‌కు అనుసంధానించబడిన -ఆధారిత కెమెరాలను పెట్రోల్ బంక్‌లలో ఏర్పాటు చేసింది. ఈ కెమెరాలు నంబర్ ప్లేట్ల ఆధారంగా వాహనం ఏ సంవత్సరంలో రిజిస్టర్ చేయబడింది. దాని కాలం ముగిసిందా లేదా అనేది నిర్ధారించుకుని.. ఒక వేల వాహన కాలపరిమితి ముగిసినట్టయితే పెట్రోల్ బంకులో ఏర్పాటు చేసిన స్పీకర్ ద్వారా అలారం అలర్ట్ ఇస్తుంది. ఇలా పాత వాహనాలను గుర్తించి వాటికి పెట్రోల్ డీజిల్‌ని నింపడం నిలిపివేస్తారు బంక్ సిబ్బంది. వాహనం గడువు ముగిసిందని ప్రకటన రాగానే వాహన యజమానిపై చర్యలు తీసుకునేలా రవాణా శాఖకు సమాచారం అందుతుంది. గడువు ముగిసిన వాహనానికి ఇంధనం ఇస్తే పంప్ ఆపరేటర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ఢిల్లీ ప్రభుత్వం హెచ్చరించింది. కాగా మొదటి సారి కాలం చెల్లిన కారు పట్టుబడితే 10 వేలు జరిమానా..బైక్ పట్టుబడితే 5 వేలు జరిమానా చెల్లించి వాహనం తీసుకెళ్లాల్సి ఉంటుంది. రెండోసారి పట్టుబడితే వాహనాన్ని స్క్రాప్‌కి తరలిస్తారు. ఢిల్లీలోని మొత్తం 350 పెట్రోల్, డీజిల్ పంపులున్నాయి. వీటిని ప్రభుత్వం నాలుగు భాగాలుగా విభజించింది. 1 నుండి 100 నంబర్ పంపుల వద్ద పోలీసులను ఏర్పాటు చేసింది. 101 నుండి 159 నంబర్ పంపుల వద్ద రవాణా బృందాలు, 160 నుండి 250 నంబర్ పంపుల వద్ద ఢిల్లీ పోలీసులు రవాణా శాఖ సంయుక్త బృందాలు, 251 నుండి 350 నంబర్ పంపుల వద్ద మున్సిపల్ కార్పొరేషన్ బృందాలు పోలీసు సిబ్బందిని ప్రభుత్వం విధుల్లో ఉంచింది. ఇంధనం నింపడానికి నిరాకరించడం , వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం వంటి ఏవైనా అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కోవడం కోసం పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు,రవాణా అధికారుల బృందాలు విధులు నిర్వర్తిస్తాయి.

# భారత వైమానిక దళానికి కొత్త శక్తి

అగ్ని-5లో కొత్త వెర్షన్ రాబోతుంది. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అగ్ని-5 మిసైల్ కొత్త నాన్-న్యూక్లియర్ వెర్షన్‌ను అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ మిసైల్ ప్రత్యేకంగా భారత వైమానిక దళం కోసం రూపొందించనున్నారు. ఇది శత్రువుల బలమైన కట్టడాలను సులభంగా ధ్వంసం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. 1. ఎయిర్‌బరస్ట్ విధానం: ఈ మిసైల్ గాలిలో పేలి విస్తృతమైన ప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తుంది. ముఖ్యంగా శత్రువుల రన్‌వేలు, ఎయిర్‌బేస్‌లు, రాడార్ వ్యవస్థలను నాశనం చేయడంలో ఇది ప్రభావం చూపుతుంది 2. బంకర్ బస్టర్ వార్‌హెడ్: ఇది భూమిలో 80 నుండి 100 మీటర్ల లోతు వరకు చొచ్చుకుపోయి పేలుడు సృష్టిస్తుంది. శత్రువుల భూగర్భ కమాండ్ సెంటర్లు, అణ్వాయుధాలను నిల్వ చేసిన అండర్‌గ్రౌండ్ స్థావరాలను ధ్వంసం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ మధ్య అమెరికా ఇరాన్‌పై ఈ తరహా బాంబులను ప్రయోగించి న్యూక్లియర్ సైట్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేసింది.

**- భారత వైమానిక దళానికి అవసరం..**

ప్రస్తుతం భారత వైమానిక దళంలో అమెరికా ఉపయోగిస్తున్న %-2 బాంబర్, 57 వంటి భారీ బాంబులను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన బాంబర్ విమానాలు లేవు. కొత్త అగ్ని-5 ఈ లోటును పూరిస్తుంది. 2,500 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ మిసైల్, భారీ వార్‌హెడ్‌ను మోసుకెళ్లి శత్రు ప్రాంతాలకు సులభంగా చేరుకోగలదు. అదే సమయంలో శత్రువుల మిసైల్ రక్షణ వ్యవస్థలను తప్పించుకుని దూసుకెళ్తుంది. ఈ మిసైల్ ప్రత్యేకంగా పొరుగునే ఉండి భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న చైనా, పాకిస్తాన్‌లోని బలమైన సైనిక కట్టడాలను ధ్వంసం చేయడం కోసం రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఇప్పటికే పాకిస్తాన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసి, తన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. కొత్త అగ్ని-5తో ఈ సామర్థ్యం మరింత పెరుగనుంది. సులభ రవాణా - వేగవంతమైన లాంచ్.. ఈ మిసైల్‌ను రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులభంగా రవాణా చేయవచ్చు. అంతేకాదు, వేగంగా ప్రయోగించడానికి అనువుగా ఉంటుంది. ఇది భారత్‌కు శత్రువుల భారీ సైనిక స్థావరాలను దూరం నుంచే నాశనం చేయగల కొత్త శక్తిని అందిస్తుంది. అగ్ని-5 మిసైల్ ఇప్పటికే భారత రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. దీని న్యూక్లియర్ వెర్షన్ 5,000 కిలోమీటర్ల పరిధి కలిగి ఉండగా, కొత్త నాన్-న్యూక్లియర్ వెర్షన్‌తో వైమానిక దళానికి మరింత అదనపు బలాన్ని అందించనుంది. ఈ ప్రాజెక్ట్‌ను 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. విజయవంతంగా ఈ మిస్సైల్‌ను అభివృద్ధి చేస్తే, భారత్ సైనిక సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా ఆసియా ఖండంలో భౌగోళిక-రాజకీయ సమతుల్యతను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

# జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. మరోవైపు, ప్రభుత్వ తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు అభినందనలు

**మొదటి పేజీ తరువాయి** తెలుపుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారని, ఎమ్మెల్సీగా యువత, నిరుద్యోగుల సమస్యలను సభలో ప్రస్తావించారని అన్నారు. జాతీయవాద దృక్పథం కలిగిన మాధవ్, రాష్ట్రంలో కూటమి స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తారని తాను ఆశిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. అదేవిధంగా, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావుకు కూడా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఆయన క్రియాశీల పాత్ర పోషించారని, ఎమ్మెల్సీగా ప్రజా గళాన్ని వినిపించారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌తో పాటు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇరువురు నేతలు గతంలో శాసనమండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై తమ గళాన్ని బలంగా వినిపించారని లోకేశ్ గుర్తుచేశారు.

# వారి కళ్లలో ఆనందమే మా సంతోషం

సాగుతుందని తెలిపారు. ఏపీలో 67 లక్షల మంది కళ్లలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్ల పంపిణీకి ఖర్చు చేస్తున్నామని.. త్వరలోనే రైతులకు రూ.20 వేలు అందిస్తామని వెల్లడించారు. అలాగే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకానుందన్నారు. తామిచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, క్రమం తప్పకుండా రూ.4 వేలు చొప్పున పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టించారన్నారు. వైసీపీ చెడు ఆలోచనలతో తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. మంత్రి నారాయణ రేయింబవళ్లు శ్రమిస్తున్నారని.. ఆయన జిల్లా మంత్రిగా ఉండటం అందరి అదృష్టమని ఎంపీ వేమిరెడ్డి కొనియాడారు. పింఛన్ల పంపిణీ అనంతరం నగరంలోని ఆర్ఎస్ఆర్, వీఆర్ స్కూళ్లను ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ పరిశీలించారు. అలాగే వీఆర్ హైస్కూల్ పిల్లలకు కొద్దిసేపు పాఠాలు భోదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..'నేను బుషీవ్యాలీ స్కూల్‌లో చదివా. అంతకంటే గొప్పగా వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారు. రూ.లక్షకి పైగా ఫీజులు చెల్లిస్తే కానీ అందని కార్పోరేట్ విద్యని పేద పిల్లలకు ఉచితంగా అందించడం సంతోషం. మూతపడ్డ స్కూల్‌ను అంతర్జాతీయ స్థాయి స్కూల్‌గా తీర్చిదిద్దడం సాధారణ విషయం కాదు. 1050 సీట్లు ఉంటే, 5 వేల దరఖాస్తులు వచ్చాయి. అవకాశం రానివారికి వచ్చే ఏడాది తప్పకుండా అవకాశం కల్పిస్తాం. మంత్రి నారాయణ చరిత్రలో నిలిచిపోతారు. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేశ్ విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నారు. ఈ నెల 7న వీఆర్ హైస్కూల్‌ను లోకేష్ ప్రారంభించనున్నారు' అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# కొత్త స్పోర్ట్స్ పాలసీకి కేంద్ర కేబినెట్ ఆమోదం



ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకున్న ఈ నాలుగు ప్రధాన నిర్ణయాలు యువతకు సాధికారత కల్పించడం, ఆవిష్కరణకు దన్నుగా నిలువడం, క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. తయారీ రంగంలో ఉపాధిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం మొత్తం రూ. 1.07 లక్షల కోట్ల వ్యయంతో అమలు చేరయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రెండు భాగాలున్నాయని చెప్పారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలను సృష్టించే యజమానులకు ప్రోత్సాహకాలు ఉంటాయని.. దీర్ఘకాలిక శ్రామికశక్తిని కొనసాగించే వ్యాపారులకు ప్రతిఫలం ఇవ్వడం ద్వారా స్థిరమైన ఉపాధికి మద్దతు ఇస్తుందన్నారు.

గత కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉండే సమగ్ర ప్యాకేజీ అని తెలిపారు. ఈ పథకం భారత దేశ తయారీ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి చెప్పారు. రూ.లక్ష కేటాయింపుతో పరిశోధన అభివృది-ఆవిష్కరణ పథకం భారత్‌లో బలమైన ఆవిరష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ఉద్దేశించిందని చెప్పారు. ఇంటర్నేషనల్ రోడ్ మ్యాప్ ఆధారంగా రూపొందించామన్నారు. ఇజ్రాయెల్, అమెరికా, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన నామూనాలను అధ్యయనం చేసిన తర్వాత అనుసంధన్ రీసెర్చ్ ఫౌండేషన్ తీసుకువచ్చినట్లు తెలిపారు. పరిశోధన ఆలోచనలను స్పష్టమైన ఉత్పత్తులుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డును రూ.1,853 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే పంబన్ వంతెన దగ్గర డబుల్ లైన్ రహదారి ఉందని.. ధనుష్కోడి వరకు సముద్ర తీరానికి సంబంధించిన డీపీఆర్ కూడా జరుగుతోందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని.. రామనాథపురం ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందన్నారు.

# పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం





ప్రభుత్వం 'పేదల సేవలో' అనే కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందని తెలిపారు. కేవలం పింఛన్ల కోసమే ప్రభుత్వం ప్రతినెలా రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. "రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకుంటాం. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది" అని చంద్రబాబు ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, ఆ ఫలాలను పేదలకు పంచుతామని పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. 'తల్లికి వందనం' పథకం కోసం ఇప్పటికే రూ.10,000 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం, స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా జులై 30న కలెక్టరేట్ వద్ద ధర్నా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అందులో టాటా కంపెనీకి అప్పగించాలని కొన్ని జిల్లాల్లో కూటమి అనుచరులకు అప్పగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా జులై 30న గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె నాగేశ్వరరావు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతి జిల్లా కోశాధికారి లీలావతి ఒక ప్రకటనలో తెలిపారు కూటమి కూటమి ప్రభుత్వము అనుచరులు బూత్ ఇంచార్జీలు కార్పొరేటర్లు కర్నూల్ టౌన్ లో మంత్రి పేరుతో వారి అనుచరులు ఏజెన్సీలను బెదిరిస్తూ వార్నింగులు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని కొన్ని స్కూళ్లలో ప్రియమైన కమిటీ లెటర్లు తెస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులు హెచ్ఎంలు ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దుర్మార్గము తక్షణమే తొలగింపులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ జులై మూడున కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అందరూ పాల్గొనాలని అప్పటికీ వేధింపులు తొలగింపులు ఆపకపోతే జులై 9న దేశవ్యాప్త సమ్మెలో వంటలు బందు చేసి పాల్గొనాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.

# ప్రతి నెల ఒకటో తారీకు పెన్షన్ల పంపిణీ తెలుగుదేశం పార్టీ పారదర్శక పాలనకు నిదర్శనం

**– తెలుగుదేశం పార్టీ జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, బీసీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్**

మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం స్థానిక టిడిపి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు లో సచివాలయ సిబ్బంది, 31 వార్డ్ టీడీపీ నాయకురాలు శైలజతో కలిసి వై. నాగేశ్వరరావు యాదవ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు. భర్త చనిపోతే ఒక్క నెలలోనే పెన్షన్ మంజూరు చేసిన ఘనత కేవలం ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడు కి, టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి,అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు నేనున్నానంటూ



భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

# రిజిస్టర్ కార్యాలయం తరలింపుకు వ్యతిరేకంగా జరుగుతున్న దీక్షలకు సిపిఎం పార్టీ మద్దతు:

మన గళం : తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయాన్ని శివారు ప్రాంతానికి తరలించి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వారి స్థలాలకు ధరలు పెంచుకునేందుకు ప్రజలకు ఎలాంటి భద్రత లేని చోటుకి రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించడం చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు ఎస్.ఎ.చిన్న రహిమాన్,రామాంజనేయులు, నాగమద్దయ్య,ఐద్వా నాయకురాలు షమీం బేగం ఆరోపించారు. మంగళవారం పట్టణంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలకు సిపిఎం పార్టీ నాయకులు దీక్షలో కూర్చుని న్యాయమైన వారి కోరికలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న రిజిస్టర్ కార్యాలయాన్ని శివారు ప్రాంతాల్లోకి తరలించడం వల్ల ప్రజలకు, రైతులకు,మహిళలకు భద్రత లేకుండా పోతుందని రెవెన్యూ కార్యాలయం ఒకచోట రిజిస్టర్ కార్యాలయం మరోచోట ఉంటే రైతాంగానికి తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని వారన్నారు. ఏ ఒక్క చిన్న డాక్యుమెంట్ కావాలన్నా పరుగో పరుగు అంటూ రెవెన్యూ కార్యాలయానికి రిజిస్టర్ కార్యాలయానికి పరిగెత్తే పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజాధనంతో లక్షల రూపాయలు మంజూరు చేసి నూతనంగా ప్రజలకు సౌకర్యవంతంగా (షాదీఖానా) దగ్గర రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు, ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ



తీసుకొని రిజిస్టర్ కార్యాలయం తరలింపును నిలుపుదల చేసి ప్రజలకు తమ పై నమ్మకం నిలబెట్టుకునే విధంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు, రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాజ్ కుమార్, రసూల్, ఐద్వా నాయకురాలు సూర్య పద్మ, చాముందేశ్వరి, రాజమ్మ, సులోచన,షాబనా లతో డాక్యుమెంట్ రైటర్స్ పాల్గొన్నారు.

# అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా జులై 30న కలెక్టరేట్ వద్ద ధర్నా



మన గళం,కర్నూలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అందులో టాటా కంపెనీకి అప్పగించాలని కొన్ని జిల్లాల్లో కూటమి అనుచరులకు అప్పగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా జులై 30న గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె నాగేశ్వరరావు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతి జిల్లా కోశాధికారి లీలావతి తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వము అనుచరులు బూత్ ఇంచార్జీలు కార్పొరేటర్లు కర్నూలు టౌన్ లో మంత్రి పేరుతో వారి అనుచరులు ఏజెన్సీలను బెదిరిస్తూ వార్నింగులు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని కొన్ని స్కూళ్లలో ప్రియమైన కమిటీ లెటర్లు తెస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులు హెచ్ఎంలు ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దుర్మార్గము తక్షణమే తొలగింపులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ జులై మూడున కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అందరూ పాల్గొనాలని అప్పటికీ వేధింపులు తొలగింపులు ఆపకపోతే జులై 9న దేశవ్యాప్త సమ్మెలో వంటలు బందు చేసి పాల్గొండని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.

# ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని వెంకటగిరి గ్రామం ఎస్సీ కాలనీలో ప్రమాద భరితంగా విద్యుత్ స్తంభం ఒరిగి తీగలు వేలాడుతున్నాయి. ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఈదురు గాలులకు ఎక్కడ పడిపోతుందోనని భయపడ్డారు. ఈ రోడ్డు గుండా నిత్యం పిల్లలు, పశువులు తిరిగే వీధిలో ఇలా ప్రమాదకరంగా ఉంది. ఈ విషయమై విద్యుత్ అధికారుల కు సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని వారు చెబుతున్నారు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా ఉంది. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నాను

# ఇంఛార్జ్ లకు నియామక పత్రాల అందజేత

మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ డి.వి.సాంబశివుడు ఆధ్వర్యంలో కర్నూల్ అర్బన్ 42 వ వార్డు, కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ 38వ వార్డు ఇన్చార్జులుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. 42 వ వార్డు వి. రాజశేఖర్ వి.మధు, 38వ వార్డు వి. వెంకటేశ్వర్లు వి. రామాంజనేయులు గారికి మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు, రాష్ట్ర ఐఎన్ టియుసి ఫెడరేషన్ అధ్యక్షుడు ఖాద్రి భాష గారు, కర్నూలు జిల్లా సీనియర్ నాయకుడు మాలిక్ భాష గారు వారికి నియామక పత్రాలు అందజేశారు.




# భావి జీవితం ఆనందంగా గడపాలి

**– ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి**

**– నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం పదవి విరమణ పొందిన ప్రణాళిక బిల్డింగ్ సూపర్వైజర్ ఇ.దామోదర్, చైన్‌మెన్ టి.వి. రమణలను కమిషనర్ సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని, తరువాతి శేష జీవితాన్ని తమ కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని సూచించారు. ఒక్క జూన్ మాసంలో 12 మంది పదవి విరమణ పొందడం తమకు కాస్తా ఇబ్బంది అయినప్పటికీ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో బిల్డింగ్ సూపర్వైజర్ ఇ.దామోదర్, చైన్‌మెన్ టి.వి. రమణ, ప్రధాన విభాగంలో వి.ఆనంద్ బాబు, ప్రజారోగ్య విభాగంలో 9 మంది పారిశుద్ధ్య కార్మికులు పదవి విరమణ పొందినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామక్రిష్ణ, పట్టణ ప్రణాళిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 2,36,640 మందికి రూ.102.89 కోట్ల పెన్షన్లు పంపిణీ

**– లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత**



మన గళం,కర్నూలు రూరల్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూలై మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 36 వేల 640 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ. 102.89 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో లక్ష్మమ్మ, సుంకన్న, మాసమ్మ, సత్యం, వెంకటస్వామి లకు వృద్ధాప్య పెన్షన్,లక్ష్మీదేవి, కుసుమకుమారి, వెంకటలక్ష్మి లకు వితంతువు పెన్షన్, హనుమన్న, మద్దయ్య లకు వైకల్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటివరకు ఇంటి పట్టా కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... అక్కడే ఉన్న కొంతమంది ప్రజలు కాలువలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వామికి ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు సిటి : శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయంలో షష్టి, సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి వారికి సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు, అర్చనలు అత్యంత విశేషంగా జరిగాయి.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కు పాత్రులయ్యారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# యోగాంధ్ర పోటీల్లో విజేతలైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్





మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీలలో విజేతలైన 19 విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష మంగళవారం కర్నూలులోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు దినందిక జీవితంలో యోగా సాధన అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులు యోగ సాధన చేయడం కోసం ప్రత్యేకంగా సెంటర్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు. ఆ దిశగా సంబంధిత అధికారులకు సైతం ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల పాటు జరిగిన యోగాంధ్ర కార్యక్రమాల్లో చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు. జిల్లా స్థాయిలో వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికై విజయవాడలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కర్నూలు నగరానికి చెందిన జాతీయ స్థాయి యోగా భూషణ్ అవార్డు గ్రహీతలైన యోగా గురువులు అవినాష్ శెట్టి,డాక్టర్ ఎస్ ముంతాజ్ బేగం లను జిల్లా కలెక్టర్ ,సెట్కూర్ సీఈఓ డాక్టర్. వేణుగోపాల్ ,జెడ్పి సీఈవో నాసర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి,డాక్టర్ ప్రసాద్, ముని స్వామి,జిల్లా యోగ సంఘం సభ్యులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన...పెను ప్రమాదం

మన గళం,తుగ్గలి : కొంతలో..పెను ప్రమాదం తప్పింది. రైల్వే బ్రిడ్జి క్రింద లారీ దగ్ధమైంది. రైలు వెళుతున్న సమయంలో లారీ దగ్ధం అవడంతో తృటిలో పెద్ద ప్రమాదమే తప్పింది. రెండు రోజుల క్రిందట జరిగిన ఈ సంఘటన వీడియో చూపరులను భయభ్రాంతులకు గురిచేసింది. తుగ్గలి మండలం జి.ఎర్రగుడి, చెరువు తాండ మధ్య రైల్వే బ్రిడ్జి కింద లారీ టైర్ పేలడంతో చెలరేగిన మంటలతో లారీ దగ్ధమైంది. ఇదే సమయంలో రైలు ఆ వంతెనపై నుంచి వెళ్లింది. అయితే..రైలు వెళుతున్న సమయం లో రైలు కు మంటలు చెలరేగకపోవడం తో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బెంగళూరుకు బెల్లం పాకు లోడ్ తో వెళ్తున్న ట్రక్ లారీలో ప్రమాదవశాత్తు మంటలు చెలవేగడంతో లారీ దగ్ధమైంది. ప్రమాదం నుండి డ్రైవర్ బయటపడ్డాడు. జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రంచనుగా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**– ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం – మంత్రి టి.జి. భరత్**




మన గళం,కర్నూలు సిటి : రాష్ట్రంలో రంచనుగా ప్రతి నెలా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో కి తెస్తున్నాం అని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు పట్టణ కె.సి. కెనాల్ ప్రక్కన స్వామి రెడ్డి నగర్ లో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ కె.యి.వరలక్ష్మి- రూ4000,కె.లక్ష్మీ దేవి-రూ4000,సి.నాగలక్ష్మి-రూ6000,షేక్షావలి రూ6000,మెహబూబ్ భాష-రూ6000,లతీఫ్ ట్రాన్స్ జెండర్-రూ4000 లకు వారి ఇంటి వద్ద కు వెళ్లి చేశారు. వృద్ధాప్య పెన్షన్ 4వేలు,వికలాంగ పెన్షన్లు 6వేలు చొప్పున దాదాపు 35 మందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అందరి ఇళ్లకు వెళ్లి పెన్షన్లను ఒకటవ తారీఖున మీ దగ్గర కు వచ్చి పంపిణీ చేస్తున్నామని , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని , ఒకటవ తారీకు సెలవు ఉంటే ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రమంతటా అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే ఆహారం అందిస్తున్నామని తెలియజేశారు. చదువుకుంటున్న పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి కుటుంబము లో ఎంతమంది పిల్లలు కలిగి ఉన్నారో అంత మందికి తల్లికి వందనం అమలు చేసి సొమ్మును అందజేస్తున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచితంగా బస్సు సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ఒకే ఇంటిలో తల్లికి వందనం అందుకున్న ఐదు మంది పిల్లలు మరియొక చోట ముగ్గురు పిల్లలు తల్లికి వందనం అందుకున్న వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గత ప్రభుత్వం కుటుంబంలో కేవలం ఒక విద్యార్థికి మాత్రమే సొమ్ము చెల్లించేదని తెలిపారు.పిల్లలకు యూనిఫారం, పాఠశాల పుస్తకాలు తదితరులు కూడా ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, 16 వార్డు స్థానిక కార్పొరేటర్ విజయ కుమారి , 8 వార్డు కార్పొరేటర్ పరమేశ్వర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతిని కోరి తీర్చిదిద్దే వ్యక్తి ఉపాధ్యాయుడే




మన గళం డోన్ : డోన్ మండలం , కొచ్చెర్వు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సుబ్బ రామయ్య గారు 30.6.2025 న పదవీ విరమణ చేసిన సందర్భంగా డోన్ పట్టణం లోని లక్ష్మి పంక్షన్ హాల్ నందు జరిగిన పదవీవిరమణ కార్యక్రమానికి యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి రామనరసప్ప, యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, డోన్ మండల యూటీఎఫ్ వ్యవస్థాపకుడు రామక్రిష్ణారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, పూర్వ గౌరవాధ్యక్షులు బాబు, ఎస్ టి యూ రాష్ట్ర కౌన్సిలర్ ఇక్బాల్, విశ్వనాథ్ మాట్లాడుతూ, సుబ్బారామయ్య 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి,మంచి సౌమ్యునిగా, మృధు స్వభావిగా, ఎక్కడ పనిచేసినా అక్కడే ఉండి, ఆనందంగా పనిచేశారు. 1984 లో గా ఉద్యోగం లో చేరి, క్రిష్ణగిరి మండలంలోని కంబాలపాడు, అమకతాడు, సంగాల, ఎర్రగుడి, లాల్ మాన్ పల్లెలలో, డోన్ మండలం లోని అబ్బిరెడ్డిపల్లె, టి.ఆర్. నగర్, కొచ్చెర్వు గ్రామాల్లో పనిచేస్తూ 30.6.2025 న పదవీ విరమణ చేశారు. ఆ తరువాత నాయకులు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి సుబ్బరామయ్య దంపతులకు శాలువా కప్పి పూలమాల సమర్పించి, గిఫ్టులతో సన్మానించారు. వారితో పాటు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు,డోన్ మండలం ఎస్టీయు, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, బంధుమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మురళి రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వెంకట రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, తరుణ్, సిఆర్పీ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆ,యా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు.ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్దులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్ధినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

# అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం

**– రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**– రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్**




మన గళం,కర్నూలు రాజవిహార్ : కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రి టి.జి భరత్.. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు తహసిల్దార్ వెంకట రమేష్, అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విధంగా కర్నూల్లో కూడా పంపిణీ చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. నగరంలోని పంప్ హౌస్ సమీపంలో ఉన్న గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన వారికి స్థలాలు లేవని చాలా మంది తన దృష్టికి తీసుకువచ్చారని.. ఈ వివరాలు తీసుకొని పట్టాలు ఉన్నప్పటికీ స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని చెప్పారు. అలాగే బుధవారపేట ప్రాంతంలో నివాసితుల వివరాలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. 2014కి ముందు ఈ.తాండ్రపాడులో పట్టాలిచ్చిన ప్రాంతంలో స్థలాలు గుర్తించలేని పరిస్థితి నెలకొందని..ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి టి.జి భరత్ అన్నారు.. వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల డాటెడ్ ల్యాండ్ పోలీసు వారి దగ్గర నుండి కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకోవటానికి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఏ,బి,సి క్యాంప్ ల ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి చదును చేయాలని ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

# కే.ఎం.సి.లో ఘనంగా డాక్టర్స్ డే



**– గురువులు, సీనియర్ డాక్టర్లు ఆదర్శవంతులు**

మన గళం,కర్నూలు వైద్యం : వైద్య కళాశాలలో టీచింగ్ డాక్టర్స్ కు వారి గురువులు సీనియర్ వైద్యులే ఆదర్శవంతులని వారి అడుగుజాడల్లోనే నేటి విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడం జరుగుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కి చిట్టి నరసమ్మ మరియు హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జూలై 1వ తేదీ నేషనల్ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాలేజీలోని కౌన్సిల్ హాల్ యందు సీనియర్ వైద్యులు తమ గురువులను ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు లు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సీనియర్ వైద్యులు డాక్టర్ సుదర్శన్,డాక్టర్. నిరుపమ,డాక్టర్ జిక్కి, డాక్టర్ గఫూర్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్. జాహ్నవి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ సీతారామయ్య, లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ విజయనంద బాబు, డాక్టర్ సింధియా శుభప్రద మరియు వివిధ విభాగాదిపథులు, ప్రొఫెసర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జనసురక్ష పథకాలను వినియోగించుకోండి

**– మూడు నెలల ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం**

**– జిల్లా వ్యాప్తంగా, గ్రామపంచాయతీ వారీగా క్యాంపులు**

**–ప్రతి అర్హునికి బీమా భద్రత కల్పించడమే లక్ష్యం**

**–జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ఆర్. రామచంద్ర రావు**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ఆర్థిక సేవల విభాగం , కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు, ప్రధాన సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన్ మంత్రి జనధన్ యోజన , జీవన్ జ్యోతి బీమా యోజన సురక్షా బీమా యోజన ,అటల్ పెన్షన్ యోజన లను గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జిల్లాలోని 484 గ్రామ పంచాయితీ ల లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టనున్నారని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ఆర్. రామచంద్ర రావు తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి ఒక బ్యాంకును కేటాయించి, వారివారిగా ప్రత్యక్షంగా క్యాంపులు నిర్వహించి, అర్హులైన ప్రతి పౌరుడిని ఈ బీమా మరియు పెన్షన్ పథకాలలో నమోదు చేయడమే ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

ప్రధాన అంశాలు:

వాడుకలో లేని జన్ ధన్ ఖాతాల కెవైసి తిరిగి పరిశీలన

ఖాతా లేని వయోజనులకు కొత్త పిఎంజెడివై ఖాతాలు

పిఎంజెజెబివై, పిఎంఎస్బివై బీమా పథకాలలో నమోదు

ఏపివై పథకంలో లబ్ధిదారుల నమోదు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రతి క్యాంప్ అనంతరం, ఆ రోజు బ్యాంక్ బ్రాంచ్లు చేసిన నమోదుల వివరాలను లీడ్ బ్యాంక్ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. ఆ వివరాలు డిఎఫ్ఎస్ పోర్టల్లో నమోదు చేయబడతాయి.

పథకాల విశేషాలు: ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం 18 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి వర్తిస్తుంది. ఈ పథకం కింద ఒక్క ఏడాది గాను రూ.2 లక్షల జీవిత బీమా కవరేజ్ లభిస్తుంది. సేవింగ్స్ బ్యాంక్ ఖాతా లేదా పోస్టాఫీస్ ఖాతా కలిగి ఉండటం తప్పనిసరి. వార్షికంగా కేవలం రూ.436 మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం సేవింగ్స్ ఖాతా నుండి ఆటో డెబిట్ ద్వారా డెడక్ట్ చేయబడుతుంది. పాలసీదారు మరణించిన సందర్భంలో కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. ప్రీమియం చెల్లింపులో అంతరాయం ఉంటే పాలసీ రద్దయ్యే అవకాశం ఉంటుంది. ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పథకం 18 నుండి 70 సంవత్సరాల వయస్సు కలిగిన వారు పొందగలిగే ప్రమాద బీమా పథకం. ఈ పథకం కింద ఒక్క ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించి ప్రమాద మృతి సందర్భంలో రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికిరూ.1 లక్ష బీమా ప్రయోజనం లభిస్తుంది. ఈ పథకాన్ని కూడా సేవింగ్స్ ఖాతా ద్వారా ఆటో డెబిట్ విధానంలో కొనసాగించవచ్చు. జూన్ 1 నుండి మే 31 వరకు ఈ పాలసీ వర్తిస్తుంది. అటల్ పెన్షన్ యోజన పథకం అనియత ఆదాయ వర్గాల ప్రజలకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించే ఉద్దేశంతో రూపొందించబడింది. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. ఇందులో నమోదు చేసుకున్న వారు నెలవారీ చందా చెల్లించడం ద్వారా 60 ఏళ్ల వయస్సు నాటికి కనిష్ఠంగా రూ.1000 నుండి గరిష్ఠంగా రూ.5000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకం సేవింగ్స్ ఖాతా నుండి ఆటో డెబిట్ ద్వారా నిర్వహించబడుతుంది.



ప్రారంభ కార్యక్రమం %-% సూదిరెడ్డిపల్లి :కర్నూలు జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో సూదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో, నాబార్డ్ డిడిఎం ఎం. సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, కేడీసీసీ బ్యాంకు సీఈవో రామాంజనేయులు పాల్గొని జనసురక్ష పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రజలందరూ తమ కుటుంబ భద్రత కోసం ఈ పథకాలలో తప్పనిసరిగా నమోదు కావాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రమణారెడ్డి పిలుపునిచ్చారు. నాబార్డ్ డిడిఎం ఎం. సుబ్బారెడ్డి మాట్లాడుతూ , ఈ పథకాలు తక్కువ ప్రీమియంతో గరిష్ఠ ప్రయోజనం కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అని తెలిపారు. ప్రజాప్రతినిధులు, బ్యాంకు అధికారులు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు గ్రామస్థాయిలో నిర్వహించే క్యాంపులలో పాల్గొని అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

బుధవారం
02 - 07 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

పట్టుదల ఉన్న వారిదే భవిష్యత్తు.

ప్రణాళికబద్ధమైన జీవన విధానం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల దృక్పథం, భవిష్యత్తు పైన విశ్వాసం అదే సందర్భంలో లక్ష్యంతో కూడుకున్న ఆలోచన, మెరుగైన జీవన గమనం మనిషిని ముందుకు నడిపిస్తాయి. ఆలోచనలు ఆకాంక్షలు ప్రణాళికలు వ్యూహాలు ఏవి లేకుండా మొక్కుబడిగా బ్రతికే వాళ్ళు ప్రపంచంలో అనేక మంది ఉన్నారు వాళ్లకు లక్ష్యం అంటూ లేకపోవడంతో చుక్కాని లేని నావల ఒడ్డుకు చేరే అవకాశం లేక చిందర వందర కు గురయ్యే ప్రమాదం ఉంటుంది మానవ జీవితం కూడా అంతే .మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ముఖ్యంగా ఉపాధ్యాయ రంగంలో ఉన్నారు కనుక విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి సూచనచేస్తూ " కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయండి. ఆ క్రమంలో వచ్చే అవాంతరాలు ఆటంకాలను అధిగమించడానికి వ్యూహాలను ప్రదర్శించి ముందుకు వెళ్లాలని" సూచించిన విషయం మనందరికీ తెలుసు. సానుకూల దృక్పథం సమన్వయంతో కూడుకున్నటువంటి ఆలోచన తప్పకుండా మనిషిని విజయపథం వైపు నెడుతుంది అనేది నగ్నసత్యం. భారతదేశ ప్రముఖ సామాజిక కార్యకర్త విశ్లేషకుడు పర్యావరణాన్ని ఆరాదిస్తూ కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రదర్శిస్తూ వారి పునరుద్ధరణ కోసం ఆరోగ్యాన్ని పెంపొందించే క్రమంలో ఆరాటపడినటువంటి ప్రకృతి ప్రేమికుడు మహా మహారాష్ట్రకు చెందినటువంటి బాబా ఆంటే తన జీవితమంతా కుష్టు వ్యాధిగ్రస్తులకు కేటాయించిన తీరు మనందరికీ తెలుసు. అదే సందర్భంలో గొప్ప మానవతావాది కూడా అయిన ఆయన " కలలు కనడం ఆపితే అభివృద్ధి సాధించలేమని మనుషులు సాధారణమైన వ్యక్తులే అయినప్పటికీ అసాధారణమైన పట్టుదల కనుక ఉంటే సాధించే భవిష్యత్తు నాలుగు తరాలపాటు గుర్తుంచుకునే స్థాయిలో ఉంటుందని ఆ రకమైన గొప్ప పనులు చేసిన వాళ్లకు స్మారక చిహ్నాలు అక్కరలేదని అదే సందర్భంలో గతాన్ని తలుచుకుంటూ ఉండేవారు ఎప్పుడు కూడా చరిత్రను సృష్టించలేరు చరిత్రను నిర్మించలేరు" అని చేసిన సూచన ప్రస్తుత సమాజానికి ఎంతో దోహదపడుతుంది అనడంలో సందేహం లేదు. నినాదం ఎవరిచ్చారు? సందేశం ఏమున్నది? నిత్య జీవితానికి ఉపయోగపడుతుందా? లేదా ఆ నినాదం ఇచ్చిన వాళ్లు పెద్ద హోదా కలిగిన వాళ్లేనా? అనే అంశం సందర్భచితం కాదు. మానవ జీవితాన్ని ఆకలింపు చేసుకునే క్రమంలో విజయపతాన్ని చేరుకోవడానికి, ఆ టంకాలను అధిగమించడానికి, శక్తిని కూడగట్టుకుని వ్యవస్థలో ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరాన్ని నిక్కచ్చిగా నొక్కి చెప్పిన వాళ్లే చరిత్రలో మహనీయులుగా మిగిలిపోయినారు.

ప్రతి వ్యక్తి చరిత్ర సృష్టించాలి కానీ స్మారక చిహ్నాల కోసం కాదు...

భారత మాజీ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కూడా " చరిత్రను అధ్యయనం చేయడం అందరికీ తప్పనిసరి అదే సందర్భంలో తమకంటూ ఒక చరిత్రను సృష్టించుకునే క్రమంలో పనులు చేసి చూపాలి వ్యవస్థ మార్పుకు ఆ పనులు దోహదపడాలి ఎంత కష్టాన్ని అయినా భరించడానికి త్యాగాలకు సిద్ధపడాలి ఆ రకంగా కృషి చేసినప్పుడు మాత్రమే చరిత్రను సృష్టించడానికి అవకాశం ఉంటుంది చరిత్రలో నిలబడినటువంటి వేలాదిమంది ప్రముఖులు ఆ రకంగా కృషి చేసిన వాళ్లే " అంటూ చేసిన సూచన కూడా ఇక్కడ మనకు దోహదపడుతుంది. అయితే చరిత్రను సృష్టించడం మాత్రమే గీటురాయి కాదు ప్రతి వ్యక్తి కూడా తన సామాజిక బాధ్యతను నిర్వర్తించే క్రమంలో తనకు ఉన్నటువంటి నైపుణ్యాలు ప్రతిభ క్రియాశీలత సృజనాత్మకతను బట్టి ఈ వ్యవస్థ కోసం ఆరాటపడవలసినటువంటి అవసరం ఉంటుంది ఈ అన్ని హంగులు ఉండి కూడా వ్యవస్థ కోసం ఆరాటపడకపోతే అతడు నిజంగా మనిషే కాదు అనేది అనేకమంది మేధావులు బుద్ధి జీవుల వాదన ప్రముఖ విప్లవ రచయిత శ్రీశ్రీ గారు కూడా ఒక సందర్భంలో ప్రస్తావిస్తూ కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు అంటాడు అదే సందర్భంలో కొంతమంది వృద్ధులు పుట్టుకతో యువకులు అని కూడా వాళ్ల వాళ్ల యొక్క జాగ్యాలను ప్రవృత్తిని చైతన్యాన్ని నొక్కి చెప్పిన తీరు నేటి తరానికి రాబోయే తరాలకు కూడా పూర్తిగా నిలవాల్సినటువంటి అవసరం ఉంది ఒక్క మాట చాలు లక్షలాది మందిని చైతన్యం చేయడానికి ఒక్క నినాదం సరిపోతుంది వ్యవస్థను మార్చడానికి అయితే సామాన్య ప్రధానికం జాగరుకులై ఉండాల్సినటువంటి అవసరాన్ని గుర్తించినప్పుడు మాత్రమే అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి ఉండవలసిన లక్షణాలను ప్రస్తావిస్తూ ప్రజలు చైతన్యవంతులై జాగరుకులైనప్పుడు మాత్రమే రాజ్యాంగం విజయవంతంగా అమలవుతుందని ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అదే ప్రజాస్వామ్యానికి కీలకమైన లక్షణమని చెప్పిన తీరు సందర్భోచితంగా పదులపరుచుకోవడం చాలా అవసరం

మహారాష్ట్రలో 26 డిసెంబర్ 2014లో జన్మించినటువంటి మురళీధర్ దేవదాస్ అంటే బాబా అంటే గా ప్రసిద్ధులైనప్పటికీ ప్రకృతిని ప్రేమించడం పర్యావరణాన్ని ఆరాధించడంతోపాటు ముఖ్యంగా రోగుల పట్ల తన సానుభూతిని ప్రదర్శించడంతోపాటు తన జీవితమంతా వారి ఆరోగ్య పునరుద్ధరణ కోసం ప్రేమానురాగాలను పంచడం ద్వారా మానవతా వాదిగా చరిత్రలో నిలిచిపోయిన విషయాన్ని మనం గమనించాల్సిన అవసరం ఉంది. సామాజిక కార్యకర్తగా విశ్లేషకునిగా గుర్తింపు తెచ్చుకున్న బాబా అంటే గాంధీ శాంతి బహుమతి, మహారాష్ట్ర భూషణ్ పురస్కారంతో పాటు జాతీయస్థాయిలో రెండవ పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకొని సామాన్యునిగా అసామాన్యమైన రీతిలో చేసిన కృషిని మనం ఈ సందర్భంగా గుర్తించవలసినటువంటి అవసరం చాలా ఉంటుంది. తన జీవితంలో ఆచరించినటువంటి విధానాన్ని ప్రజలకు దిశా నిర్దేశం చేయడంతో పాటు సమర్థవంతమైన భవిష్యత్తు ఈ దేశంలో సా కారం కావాలంటే కలలు కనడం ద్వారా అభివృద్ధిని సాధించాలని, కలలు కనకుండా అభివృద్ధి సాధించలేమని, అసాధారణ పట్టుదల ఉన్న వారిదే భవిష్యత్తు అవుతుందని హెచ్చరించిన తీరు మనందరికీ రేపటి భవిష్యత్తుకు కూడా నాంది అవుతుంది .చిన్నపాటి పని చేస్తే చాలు మనకు గుర్తి గుర్తింపు కావాలని, స్మారక చిహ్నాలు ఉండాలని, విగ్రహాలు కావాలని కోరుకుంటున్నటువంటి ఈ దుర్మార్గమైన వ్యవస్థలో ఆయన నాలుగు తరాలు గుర్తుంచుకునే పని చేసిన వారికి కూడా స్మారక చిహ్నాలు అక్కరలేదని గతాన్ని తలుచుకుంటూ మౌనంగా ఉండడం కంటే ఏదో ఒకటి చేయడం ద్వారా చరిత్రను సృష్టించవచ్చునని తన నిత్య జీవితంలో ఆచరించి చూపి మానవతావాదిగా చరిత్రలో ముద్ర పడినటువంటి బాబా ఆంటే గురించి మనం ప్రతి ఒక్కరం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.అదే సందర్భంలో వారి వాదాన్ని, ఆలోచనను, ఆచరణను, కార్యశీలతను, సూచనలను కూడా పాటించడం ద్వారా కనీసం ఒక సాధారణ స్థాయిలో మనిషిగా నిలబడడానికైనా అవకాశం ఉంటుంది. ప్రతి పనికి తాత్కాలిక ప్రయోజనాలను స్వార్థాన్ని ఆశించడం సమాజం పట్ల విష ప్రచారాన్ని కొనసాగించడం మానుకొని మన మన స్థాయిలో ఏదైనా చరిత్రను సృష్టించడానికి మనకు ఉన్నటువంటి ప్రతిభ, సమర్థతను వినియోగించడం ద్వారా వ్యవస్థ యొక్క మేలు కోసం ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం అంతిమంగా సమసమాజ స్థాపన కోసం కృషి చేయవలసినటువంటి అవసరం చాలా ఉన్నది. ఆ రకమైన కృషి చేయడం ద్వారా మహనీయుల ఆలోచనలకు కొంతవరకైనా సార్థకత చేకూర్చితే అంతే చాలు.

# వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలి

**– నంద్యాల వైద్యుల సేవలు అభినందనీయం – మంత్రి ఫరూక్**

మనగళం, నంద్యాల :జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం తిరుమల పునీత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరితల నిర్వహణలో డాక్టర్ అనిల్ కుమార్ తండ్రి దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం రెండు రోజుల ఉచిత వైద్య శిబిరం మంగళవారం రాష్ట్ర న్యాయ,మైనారిటీ శాఖల మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. దివంగత వైద్యులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక వైద్య శిబిరాలు,ప్రజా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని అభినందించారు. వైద్య సదస్సులు, ప్రజా ఆరోగ్య అవగాహన సభలు, వైద్య శిబిరాల నిర్వహణ కోసం నంద్యాల ఐఎంఎ భవనాన్ని నిర్మిస్తామని అభ్యర్థించడంతో వారికి ప్రభుత్వ స్థలం కేటాయించడానికి ప్రతిపాదిస్తున్నామన్నారు. డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం రోజు వారి తండ్రి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేదలకు సేవలు అందించడం ప్రశంసనీయమని అన్నారు. నంద్యాలలో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడంతో నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయిందన్నారు. వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నంద్యాలలో డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ అనిల్ కుమార్ ఇంకా అనేకమంది వైద్యులు వైద్య వృత్తికే పరిమితం కాకుండా, దివ్యాంగుల సేవలు, సాంస్కృతిక, సాహిత్య, క్రీడా, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గత నాలుగు దశాబ్దాలుగా నంద్యాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని, ప్రస్తుతం మంత్రిగా నంద్యాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారని,ప్రభుత్వ కార్యక్రమాలకు వైద్యుల సహకారం కొనసాగిస్తామన్నారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, రోటరీ మాజీ గవర్నర్లు కల్లూరి రామలింగారెడ్డి, కందుకూరి శ్రీరామ్మూర్తి, చిన్నపరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు వివేకానంద రెడ్డి, కార్యదర్శి బాలకృష్ణ సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మంత్రి డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పనలకు వైద్య దినోత్సవ పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వసుధ, పలువురు వైద్యులు, రోటరీ క్లబ్ సభ్యులు శిబిరంలో చికిత్స పొందడానికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 500 మంది రోగులను చూసి, అవసరమైన పరీక్షలు నిర్వహించి దాదాపు లక్ష రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి తేదీలు కేటాయించి ఉచితంగా చేయడం జరుగుతుందని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



మన గళం,నంద్యాల టౌన్ : పట్టణంలోని స్థానిక 36 వ వార్డులో లబ్ధిదారులకు స్వయంగా రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సామాజిక ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. రామకృష్ణ స్కూల్ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను మంత్రి అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారన్నారు ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 జులై 2025 వ తేదీన నంద్యాల రామకృష్ణ స్కూల్ వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , టిడిపి నాయకులు ఉదయ్ కుమార్ , శేఖర్ రెడ్డి నగరడం , సుధీర్ , చంటి , పుల్లయ్య , సురేష్ , బాబు , దాసు , రూబిన్ , సచివాలయం అడ్మిన్ శర్మ మరియు టిడిపి మహిళా నాయకురాలు దుండగుల వెంకటలక్ష్మి , మేరీ , కళ్యాణి , మాధవి సచివాలయం సిబ్బంది టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి హామీ ప్రగతి లక్ష్యాలను అధిగమించాలి

**– ప్రతి కుటుంబానికి వందరోజుల రోజుల పనిని తప్పనిసరిగా కల్పించాలి – జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**





మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో ఉపాధి హామీ ప్రగతిలో లక్ష్యాలను వందశాతం అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక డ్వామా కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ ద్వారా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలు చేసి లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించాలని సూచించారు. లేబర్ మొబిలైజేషన్ లో భాగంగా ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిని తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఇందులో భాగంగా పండ్ల తోటల పెంపకం, లేబర్ టార్గెట్, సరాసరి దినసరి వేతనం, ఫారం పాండ్స్, సోక్ పిట్స్, నాడేప్ కంపోస్ట్ పిట్, కమ్యూనిటీ సోక్ పిట్స్ తదితర అంశాలలో మండలాల వారీగా ప్రగతిపై సమీక్షించారు. వెనుకబడిన మండలాల అధికారులతో కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో వెనుకబడిన మండలాలు ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, ఎం అండ్ ఇ భాస్కర్ నాయుడు, ఏపీడీలు నరసింహారెడ్డి, సాంబశివరావు, అన్వరా బేగం, కోర్సు డైరెక్టర్లు ఏసుదాస్, పరమేశ్వరుడు, ఇస్మాయిల్, ఏపిఓలు, ఇసిలు, ప్లాంటేషన్ సూపర్వైజర్లు, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన మాధవ్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు చదువుల శ్రీను



మనగలం : శ్రీశైలం, నంద్యాల డిస్ట్రిక్ట్. : బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ మాధవ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన శ్రీశైల మండల అధ్యక్షులు చదువుల శ్రీను శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో అన్నగారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతంగా ముందుకు వెళ్తుందని గట్టిగా విశ్వసిస్తున్నాను అని తెలిపారు ఆర్.ఎస్.ఎస్ లో చిన్ననాటి నుండి స్వయంసేవకుగా తన యొక్క జీవితాన్ని ప్రారంభించి,తండ్రి బాటలోనే రాజకీయ అరంగేట్రం చేసి,తనదైన శైలిలో బిజెపి పార్టీ ఆదేశించిన ప్రకారం శక్తివంచన లేకుండా పలు హోదాలలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు.ఈ తరుణంలో కేంద్ర పార్టీ గుర్తించి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ గారిని నియమించడం శుభ పరిణామం అని తెలిపారు.

## నిండుతున్న శ్రీశైలం జలాశయం వారంలో గేట్లెత్తే అవకాశం..!



మన గళం,: గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీశైలం జలాశయానికి మే నెలలోనే వరద నీటి ప్రవాహం ప్రారంభమైంది. దీంతో డ్యామ్ నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 874.30 అడుగులకు చేరింది. డ్యాము లక్ష క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతోంది. ఇదేవిధంగా వరద నీరు కొనసాగటం, రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అంచనా వేస్తూ మరో వారంలో గేట్లు తెరిచేందుకు అధికారులు సంసిద్ధమవుతున్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



మన గళం,కల్లూరు : నగరంలోని కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ హమాలీ యూనియన్ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఇండస్ట్రియల్ ఎస్టేట్ యూనియన్ హమాలీ యూనియన్ అధ్యక్షులు గోవిందు సమావేశానికి అధ్యక్షత వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా గారులు కార్మికులను ఉద్దేశించిమాట్లాడుతూ జులై 9వ తారీఖున దేశ వ్యాప్తంగా ఉద్యోగ కార్మిక కర్షక కార్మికసంఘాల ఆధ్వర్యంలో కేంద్రరాష్ట్రప్రభుత్వలు అవలంబిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకువ్యతిరేకంగాదేశవ్యాపిత సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మికవ్యతిరేకవిధానాలనుతీసుకొస్తూ కార్మికులకు ఉన్నటువంటి 29 చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి కార్మికుల హక్కులు హరించే విధంగా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను చేస్తున్నాడు . కేంద్రం చేసిన చట్టాలను రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ%శీ% ఉద్యోగ,కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లనుఅమలుచేయాల ని దురుద్దేశంతో మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఉద్యోగులు కార్మికులు ఎనిమిది గంటల పని కాకుండా రోజు 12 గంటల పని చేయాలని, మహిళలు రాత్రి వేళల్లో డ్యూటీలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం చేయడం జరిగింది ఈ నిర్ణయం చాలా దుర్మార్గమని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలనిసిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎనిమిది గంటల పని దినాన్ని గనక మారిస్తే రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టినీప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తారని వారు అన్నారు. కార్మిక వర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కుల జోలికొస్తే మీ ప్రభుత్వాలు కుప్పకూలిపోతాయనిహెచ్చరించారు. కార్మిక వర్గం కార్మిక హక్కుల రక్షణకోసంఅన్నిరంగాలకార్మికులను కలుపుకొని జూలై 9నదేశవ్యాప్తంగా జరగబోతున్న సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కర్నూలుజిల్లాపరిషత్తుకార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వరకు కార్మిక మహా ప్రదర్శన ఉంటుంది. ఈ ప్రదర్శన సమ్మెకార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు మారెన్న మహేష్, నాగన్న వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన రెడ్డి పెన్షల పంపిణీ.



మన గళం బనగానపల్లె : రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం బనగానపల్లె పట్టణంలో విస్తృతంగా సుడిగాలి పర్యటన చేపట్టి ప్రభుత్వ పెన్షన్లను పంపిణీ చేసి, పలుచోట్ల పూర్తయిన అభివృద్ధి పనులను, నిర్మాణంలో వుండి చురుకుగా సాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉదయం 7 గంటలకు ఆయన తన స్వగృహం నుంచి బయలుదేరి స్థానిక గోపాల్ నగర్ లో ప్రభుత్వ పెన్షన్లను పంపించేసి అక్కడ నుంచి కాలినడకన ఖాజీవాడ , ఆస్థానం రోడ్డు, పాత పోలీస్ స్టేషన్, పాత బస్టాండ్ మీదుగా ఆయా ప్రాంతాల్లో పూర్తయిన డ్రైనేజి, సిమెంట్ రోడ్డుల అభివృద్ధి పనులను, నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను షాది ఖానా నిర్మాణ పనులను కూడా పరిశీలించి పనులు మరింత వేగవంతంగా చేయాలని తన వెంట వచ్చిన అధికారులకు సూచించారు.సుమారు నాలుగు గంటల పాటు ఆయన పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు.

## పదవి విరమణ కార్యక్రమాలకు హాజరైన వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

మన గళం,బనగానపల్లె : నంద్యాల జిల్లాలోని బనగానపల్లెలోని బి.వి.సుబ్బారెడ్డి కన్వెన్షన్ హాల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటరమణ గౌడ్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని, ఆయనను సన్మానించారు. అనంతరం వెల్దుర్తి సమీపంలో ఉన్న అమెజాన్ రిసార్ట్ లో పల్లె శివ శంకర్ రెడ్డి పదవి విరమణ చేయుచున్న సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో పాల్గొని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకతాయిలను ఉపేక్షించేది లేదు..మంత్రి బిసి

మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల యందు కొందరు ఆకతాయిలు మద్యం తాగి అల్లరి చేస్తున్నారని రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి రాగా ఆకతాయిలు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సీఐ కి మంత్రి ఆదేశించడం జరిగింది. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యత ప్రమాణాలు ఆహార పదార్థాల రుచిని ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది . ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అనే విషయమై విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది . అలాగే ఈనెల 5వ తేదీన బనగానపల్లెలో చేపడుతున్న మొక్కలు నాటి కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణములో కూడా మొక్కలను నాటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మంత్రి విద్యార్థులను కోరారు. విద్యార్థులకు సరైన టాయిలెట్ల సదుపాయం లేదని మంత్రి దృష్టికి తీసుకొని రాగా రెండు లక్షల మేర నిధులు ఈ సమస్య పరిష్కారానికి అవసరమవుతుందని త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.



# పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 25 వేలు జరిమానా

- మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో శిక్ష ఖరారు
- కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు
- గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం

మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. జరిగిన విషయమిది..నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా , పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి బోయ లక్ష్మీ ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో పోక్సో యాక్ట్ 2012 నమోదు చేసి,పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్న లను ఎస్పీ అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి . వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హనీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.



# రోటరీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక:




మన గళం డోన్ రోటరీ క్లబ్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా జింకల కృష్ణ సెక్రటరీగా బలరాం లను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజా విజయ్ కుమార్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హనీఫ్, డాక్టర్ వాసుదేవా చారి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఏవి రావు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ సత్తార్ హాజీ, రోటరీ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన: డోన్ కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



మన గళం డోన్ : పట్టణంలోని 1వ వార్డు కెవిఎస్ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు. “ప్రతి పింఛన్ మీ భరోసా, ప్రతి రూపాయి మీ అండ,” అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి




శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు. జలాశయంలో నీరు పుష్కలంగా ఉండటంతో ఆంధ్ర, తెలంగాణ పరిధిలోని విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తున్నారు. రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 58,750 క్యూసెక్కుల నీటిని దిగవనున్న నాగార్జున సాగర్కు విడుదల చేస్తున్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో మొహరం వేడుకలు..మంత్రి బిసి జనార్దన్ రెడ్డి.





మన గళం బనగానపల్లె : ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే మొహరం వేడుకలు బనగానపల్లె పట్టణంలో మొట్టమొదటిసారిగా ప్రభుత్వ లాంచనాలతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఆస్థానంలో మొహరం వేడుకల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన మంత్రికి మసీదులో శాశ్వత వంటశాల, మరుగుదొడ్లు ,మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించాలని నవాబు జనాబ్ మీరు ఫజల్ అలీ ఖాన్ మరియు ముస్లిం సోదరులు కోరడమైనది .వారి కోరిక మేరకు మంత్రి స్పందిస్తూ వీటన్నింటికీ ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయాలని అధికారులను మంత్రి సూచించడం జరిగింది. మొట్టమొదటిసారిగా ప్రభుత్వాలు అంచనాలతో మొహరం వేడుకలను నిర్వహిస్తున్నందుకు మంత్రికి నవాబు వారసులు జనాబ్ మీర్ ఫజల్ అలీ ఖాన్, ముస్లిం మైనార్టీ సోదరులు ,మత పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు మంత్రికి తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## శ్రీ శ్రీశైలం మల్లికార్జున స్వామి సన్నిధిలో ఉచిత యోగా శిక్షణ ప్రారంభం

మనగళం శ్రీశైలం : దేవస్థానం ఉచిత యోగశిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. సిబ్బంది, స్థానికులు మరియు యాత్రికుల సౌకర్యార్థం ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. చంద్రవతి కల్యాణమండపంలో ఉదయం గం. 7.00ల నుంచి గం. 8.30ల వరకు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దేవస్థానం సిబ్బంది, స్థానికులు మరియు యాత్రికులకు యోగాపై అవగాహన కల్పించేందుకు ఈ ఉచిత యోగశిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. యోగసాధన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో మంచిఫలితాన్నిస్తుందన్నారు. ముఖ్యంగా యోగా అనేది మనస్సుతో పాటు శరీరానికి కూడా సంబంధించిందన్నారు. మనిషి తన శరీరాన్ని సాధనంగా చేసుకుని, చేసే అద్భుతమైన ఆధ్యాత్మిక యాత్రగా మన పూర్వీకులు యోగాను పేర్కొన్నారన్నారు. ఈ ఆధ్యాత్మికగమనంలో ఆరోగ్యం, ఆనందం, ఆయువు ఉపఉత్పత్తులుగా లభిస్తాయన్నారు. అందుకే అందరు కూడా ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిళ్ళు లేకుండా ఉత్సాహవంతమైన జీవితాన్ని గడిపేందుకే యోగా శిక్షణు ప్రారంభించామన్నారు. అందరు కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని యోగసాధనను చేయాలన్నారు. కాగా అనే యోగాకార్యక్రమాలు నిర్వహించిన యోగాచార్యులు శ్రీ గంధవళ్ళ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం, ముద్రలు మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుంచి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ కూడా యోగా ద్వారా పొందవచ్చునన్నారు. ఈనాటి శిక్షణా కార్యక్రమములో యోగాగురువు ఆయా





అంశాలను వివరిస్తూ సూక్ష్మ వ్యాయామాన్ని చేయించారు. తరువాత ప్రాణాయామాన్ని, ధ్యానాన్ని చేయించారు. రేపటి (02.0.2025) కార్యక్రమములో యోగాచార్యులు శిక్షకులు పలు యోగాసనాలను సాధకుల చేత చేయిస్తారు. కాగా ఈనాటి శిక్షణ కార్యక్రమానికి 200 మంది హాజరయ్యారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (01.07.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేద పండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడు తుంది. ఆ తరువాత నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం వానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## ఉచిత స్పర్శదర్శనం



మనగళం శ్రీశైలం : గతంలో వలనే మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉచిత స్పర్శదర్శనం ఏర్పాటు ఉచిత స్పర్శదర్శనం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు భక్తుల సౌకర్యార్థం ఈ రోజు (01.07.2025) నుంచి శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనం పునః ప్రారంభించబడింది. గతంలో వలనే వారంలో నాలుగురోజులపాటు అనగా మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. ఈ రోజులలో 2 గంటల పాటు అనగా మధ్యాహ్నం గం. 1.45 ల నుంచి 3.45ల వరకు ఈ ఉచిత స్పర్శదర్శనం ఏర్పాటు చేయబడింది. స్పర్శదర్శనం పొందే భక్తులు మధ్యాహ్నం గం. 1.15లకు ఉచిత దర్శన క్యూలైన్ వద్దకు చేరుకోవలసి వుంటుంది. కాగా ఈ రోజు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు స్పర్శదర్శన సమయంలో ఆయా క్యూలైన్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు ఉచిత స్పర్శదర్శనం పట్ల భక్తులందరు హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం కల్పించిన ఈ సదుపాయం వల్ల తాము ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగానే శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని చేసుకునే అవకాశం లభించిందన్నారు. కాగా ఉచిత స్పర్శదర్శనం పున: ప్రారంభాన్ని గురించి కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సామాన్య భక్తులకు మరింత ప్రాధాన్యత కల్పించేందుకు స్పర్శదర్శనాన్ని పునః ప్రారంభించడం జరిగిందన్నారు.



భక్తులు మల్లికార్జునస్వామివారి స్పర్శదర్శనం చేసుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతిని పొందుతారన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆలయ సంప్రదాయాను అనుసరించి ఉచిత స్పర్శదర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులతో రావాల్సి ఉంటుందన్నారు.. అదేవిధంగా పురుషులు తెల్లపంచ మరియు మెడలో తెల్లకండువాను ధరించాలన్నారు. అలాగే మహిళలు చీర మరియు రవికను లేదా చున్నితో కూడిన సల్వారు కమీజ్లోను ధరించవలసివుంటుందన్నారు. ఉచిత స్పర్శదర్శన పున: ప్రారంభం సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను అన్ని క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. క్యూలైన్లో ఎలాంటి తోపులాటలు లేకుండా ఉండేవిధంగా భద్రతా సిబ్బంది తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. క్యూలైన్ నిర్వహణలో ఆలయ మరియు క్యూకాంప్లెక్సు విభాగాలు పరస్పర సమన్వయంతో ఆయా చర్యలు చేపట్టాలన్నారు. కాగా గతంలో వలనే వారాంతపురోజులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్సవాలు, దసరా మహోత్సవాలు, శ్రావణమాసం, కార్తీకమాసం మరియు ప్రభుత్వ సెలవురోజులలో ఈ ఉచిత స్పర్శదర్శనానికి అవకాశం ఉండదు. ఉచిత స్పర్శ దర్శన నిలుపుదల సమాచారాన్ని ఎప్పటికప్పుడు భక్తులకు ముందస్తుగా తెలియజేయబడుతుంది. అదేవిధంగా గతంలో ఉన్నట్లుగానే ఎప్పుడైనా ఊహించని విధంగా భక్తులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో కూడా ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని నిలుపుదల చేయబడుతుంది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం మంగళవారం మరియు షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (01.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగి పోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశంశాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఉద్యోగ విరమణ



మనగళం శ్రీశైలం : దేవస్థానము నందు విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు ఈ రోజు (30.06.2025) వయసు రీత్యా ఉద్యోగవిరమణ చేయడం జరిగింది. శ్రీ పి. మార్కండేయశాస్త్రి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు, శ్రీ కె. కృష్ణారావు, రికార్డు అసిస్టెంట్, శ్రీ టి.వి. రమణ, హెల్పర్, మరియు శ్రీమతి జె. మరియమ్మ, స్వీపర్ వారు ఈ రోజు ఉద్యోగవిరమణ చేసినవారిలో ఉన్నారు. కాగా పి. మార్కండేయశాస్త్రి, సుమారు 43 సంవత్సరాలపాటు, శ్రీ కె.కృష్ణారావు 27 సంవత్సరాలు, శ్రీ టి. వి. రమణ 36 సంవత్సరాలు, శ్రీమతి జె. మరియమ్మ 34 సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సత్కారంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం.హరిదాసు, దేవస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పి.వి. సుబ్బారెడ్డి, అర్చకస్వాములు ఉద్యోగ విరమణ చేసే సిబ్బందికి శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలు అధికారులు, సిబ్బంది కొనియాడారు.

## సాంస్కృతిక కార్యక్రమాల

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (30.06.2025) శ్రీమతి కె. ప్రమీలారాణి భాగవతార్, రాయచోటి, అన్నమయ్య జిల్లా వారిచే 'భక్తమార్కండేయ' పై హరికథాగానం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని యం. పవన్ కుమార్, హార్మోనియం సహకారాన్ని వై. శ్రీనివాసరాజు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. %ూవ% నిత్యకళారాధన కార్యక్రమాలు




## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అన్న ప్రసాదానికి భారీ విరాళం




మనగళం శ్రీశైలం : ఈ రోజు (01.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,00,116/- లను శ్రీ కనగల. నాగేశ్వరరావు, కోదాడ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఐదేళ్లుగా సినిమాల్లేవ్.. ఇప్పుడు ఒక్కో మూవీకి 40 కోట్లు



మనగళం సాధారణంగా భారతీయ సినిమా ఇండస్ట్రీలో హీరోలకు మాత్రమే భారీగా రెమ్యునరేషన్లు ఉంటాయి. హీరోయిన్ల విషయంలో ఓ సినిమాకు రూ. 10 కోట్లు ఇస్తేనే గొప్ప. అలాంటిది ఈ క్రేజీ హీరోయిన్ మాత్రం ఒక్కో సినిమాకు రూ. 40 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటోంది. సినిమా ఇండస్ట్రీలో హీరోలతో పోల్చితే హీరోయిన్ల రెమ్యునరేషన్లు చాలా తక్కువ. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లుగా చెలామణి అవుతోన్న దీపికా పదుకునే, అలియా భట్, కరీనా కపూర్, కత్రినా కైఫ్, కియారా అద్వానీ తదితరులు కూడా 20 కోట్లకు పైగా రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారు. ఇక దక్షిణాదిలో నయనతార, రష్మిక మందన్నా, త్రిష, సమంత లాంటి క్రేజీ హీరోయిన్లు ఒక్కో సినిమాకు రూ. 10 కోట్లు తీసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే హీరోయిన్ మాత్రం నెక్స్ట్ లెవెల్. భాషతో సంబంధం లేకుండా ఒక్కో సినిమాకు రూ. 30–40 కోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకుంటోంది. తద్వారా భారతీయ సినిమాలో చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటోన్న హీరోయిన్ గా ఈ ముద్దుగుమ్మ రికార్డుల కెక్కింది. బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ సినిమాల్లోనూ నటించిన ఈ సొగసరికి అంతర్జాతీయ స్థాయిలోనూ మంచి గుర్తింపు ఉంది. హాలీవుడ్ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఇంటర్నేషనల్ ఈవెంట్‌ల తో గ్లోబల్ బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. త్వరలోనే తెలుగు ఆడియెన్స్ ను కూడా పలకరించేందుకు రెడీ అవుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు– రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ఈ అందాల తారనే హీరోయిన్ గా ఎంపికైంది. ఈ పాటికే చాలా మందికి అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? యస్. తను మరెవరో కాదు ప్రియాంక చోప్రా.

# స్లిమ్ సీక్రెట్ చెప్పేసిన లయ..




మనగళం : టాలీవుడ్ ఇండస్ట్రీలో అందం, అభినయంతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ లయ. తెలుగులో వరుస సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. పెళ్లి తర్వాత చాలా కాలంపాటు సినిమాలకు దూరంగా ఉన్న లయ.. ఇప్పుడు తమ్ముడు సినిమాతో రీఎంట్రీ ఇస్తుంది. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రాబోతుంది.

తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు లయ. ఒకప్పుడు అందం, అభినయంతో జనాల హృదయాలను గెలుచుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ సహజ నటన, సంప్రదాయ పద్దతిలో కనిపిస్తూ తనదైన నటనతో మెప్పించింది. కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు లయ. ఒకప్పుడు అందం, అభినయంతో జనాల హృదయాలను గెలుచుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ సహజ నటన, సంప్రదాయ పద్దతిలో కనిపిస్తూ తనదైన నటనతో మెప్పించింది. కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉండిపోయింది లయ. కానీ కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ చేస్తూ రీల్స్ షేర్ చేసింది. అలాగే కొన్నాళ్ల క్రితం యూట్యూబ్ కు ఛానల్ కు ఇంటర్వ్యూకు ఇచ్చి మరోసారి తెలుగువారి ముందుకు వచ్చింది. ఇక ఇప్పుడు తెలుగులోకి కంబ్యాక్ అవుతుంది లయ. ప్రస్తుతం తమ్ముడు చిత్రంలో కీలకపాత్రలో నటిస్తుంది. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. అయితే లయ ఇప్పటికీ హీరోయిన్ మెటిరీయల్. ప్రస్తుతం ఆమె వయసు 43 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ 30 ఏళ్ల భామలాగే కనిపిస్తుంది. తాజాగా తన బ్యూటీ సీక్రెట్ రివీల్ చేసింది. తన ఫిట్నెస్ సీక్రెట్ ఏమి లేదని.. యోగా, జిమ్ లాంటివి కాకుండా కేవలం మితంగా తినడం మాత్రమే అంటుంది లయ. పెళ్లికి ముందు నుంచి తాను తక్కువగానే తింటానని.. ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నానని తెలిపింది. కడుపు నిండుగా తినడం అన్నది ఎంతవరకు జరగలేదని.. అందుకే సన్నగా ఉన్నట్లు తెలిపింది. ఇక నాన్ వెజ్ అసలు తినదట. కానీ వంటకాలన్నీ స్పైసీగా ఉంటాయని.. పప్పు, కూరలు అన్నంలో ఎక్కువగా ఉండేలా చూసుకుంటానని తెలిపింది. వాటన్నింటిని తానే స్వయంగా తయారు చేసుకుంటుందిట. బయట ఫుడ్ తినదట. ప్రస్తుతం నితిన్ హీరోగా నటిస్తున్న తమ్ముడు సినిమాలో హీరోకు అక్క పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది

# కన్నప్ప అద్భుతం.. సినిమా వీక్షించిన తెలంగాణ మంత్రులు

మనగళం ఆదివారం ముగ్గురు తెలంగాణ మంత్రులు గచ్చిబౌలి ఏఎంబీ మల్టీప్లెక్స్ లో మోహన్ బాబు, విష్ణులతో కలిసి కన్నప్ప సినిమా వీక్షించారు. మంచు విష్ణు కన్నప్ప చిత్రం ఈ శుక్రవారం థియేటర్లలోకి వచ్చి మంచి పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా చూసిన చాలా మంది మిశ్రమ రివ్యూస్ ఇచ్చినా, ఇస్తున్నా కలెక్షన్ల పరంగా మాత్రం స్టేబుల్‌గానే ఉంది. అయితే సినిమా ఫస్టాఫ్ కాస్త బలహీనంగా ఉన్నప్పటికీ సెకండాఫ్ మరో లెవల్‌లో ఉండి ప్రేక్షకకులను భక్తి ప్రపంచంలో తేల్చిందంటూ అనేక మంది తమ తమ సోషల్ మీడియాల ద్వారా అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడంతో ఫ్యామిలీలు థియేటర్ల బాట పడుతున్నాయి. సినిమా విజయంపై.. ఇప్పటికే మంచు విష్ణు సక్సెస్ మీట్ సైతం నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. అయితే తాజాగా ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ముగ్గురు గచ్చిబౌలి ఏఎంబీ మల్టీప్లెక్స్ లో మోహన్ బాబు, విష్ణులతో కలిసి కన్నప్ప సినిమా వీక్షించారు. అనంతరం మంత్రి భట్టి మాట్లాడుతూ మోహన్ బాబు, విష్ణులకు అభినందనలు తెలిపారు. సినిమా ఊహలకందని విధంగా ఉందని విష్ణు నటన, ముఖ్యంగా క్లైమాక్స్ అద్భుతంగా ఉందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు చిత్ర సీమలో చాలా రోజుల తర్వాత ఇలాంటి మంచి సినిమా వచ్చిందని అన్నారు. మోహన్ లాల్, అక్షయ్ కుమా,ప్రభాస్ వంటి పెద్ద నటులను తీసుకువచ్చి మోహన్ బాబు, విష్ణులు మంచి చిత్రం అందించారని, ఈ సినిమా కేవలం శివ భక్తులే కాదు అందరూ పరవశించి పోయేలా చిత్రం ఉందని అన్నారు. మున్ముందు టాలీవుడ్ దర్శకులు కూడా ఇలాంటి సినిమాలు తీయాలని, తద్వారా మన సంస్కృతి, పురాణాల గురించి నేటి తరానికి తెలిసే అవకాశం ఉంటుందని తెలుపుతూ చివరకు కన్నప్ప టీంకు అభినందనలు తెలిపారు.






# నేడు ఇంగ్లండ్‌తో భారత్ రెండో టీ20





మన గళం : ఇంగ్లండ్‌తో ఐదు టీ20లసిరీస్‌ను అదిరే విజయంతో ఆరంభించిన భారత మహిళల జట్టు నేడు (మంగళవారం) రెండో టీ20 ఆడనుంది. తొలి మ్యాచ్‌కి విశ్రాంతి తీసుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ రెండో టీ20కి అందుబాటులో ఉండే అవకాశం ఉంది. దీంతో భారత బ్యాటింగ్ విభాగం మరింత పటిష్ఠం కానుంది. ఓపెనర్ స్మృతి మంధాన కెరీర్‌లో తొలి సెంచరీ సాధించడంతో నాటింగ్‌హామ్ మ్యాచ్‌లో భారత్ 97 పరుగుల తేడాతో నెగ్గింది. వన్‌డౌన్‌లో హర్లీన్ డియోల్ సత్తా నిరూపించుకుంది. మిడిలార్డర్‌లో జెమీమా, రిచా ఘోష్ నిలకడ చూపాల్సి ఉంది. ఓపెనర్ షఫాలీ సహజశైలిని అందుకుంటే ఇంగ్లండ్‌కు మరోసారి కష్టాలు తప్పవు. ఇక ప్రధాన బౌలర్లు రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్ లేకపోయినా బౌలింగ్ విభాగం అదరగొట్టింది. ముఖ్యంగా అరంగేట్రంలోనే తెలుగమ్మాయి శ్రీచరణి నాలుగు వికెట్లతో ఇంగ్లండ్‌ను వణికించింది. వెటరన్ స్పిన్నర్లు రాధా యాదవ్, దీప్తి శర్మ సైతం ప్రభావం చూపారు. కానీ ఆతిథ్య ఇంగ్లండ్ బౌలర్లు, బ్యాటర్లు మాత్రం ప్రభావం చూపలేదు. బ్యాటింగ్‌లో నాట్ సివర్ మాత్రమే క్రీజులో నిలిచినా తనకు సహకారమే కరువైంది. నేటి మ్యాచ్‌లో మాత్రం ఇంగ్లండ్ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చి సిరీస్‌లో సమవుజ్జీగా నిలువాలనుకుంటోంది.

# పాలమూరు ఎన్‌ఆర్‌ఐ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో లక్ష చెస్ బోర్డుల పంపిణీ

మన గళం : పాలమూరు ఎన్‌ఆర్‌ఐ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో మొదలైన చెస్‌నెట్‌వర్క్ బృహత్తర కార్యక్రమానికి సిద్ధమైంది. తెలంగాణ గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మరింత తీర్చిదిద్దే ఉద్దేశంతో గొప్ప ఆలోచనతో ముందుకువచ్చింది. ఆదివారం రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెస్ నెట్‌వర్క్ సహాయంతో తెలంగాణ వ్యాప్తంగా లక్ష చెస్ బోర్డులు పంపిణీ చేసేందుకు పాలమూరు ఎన్‌ఆర్‌ఐ ఫోరం ప్రతినిధులు ముందుకువచ్చారు. చెస్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిభ కల్గిన నిరుపేద విద్యార్థులకు అండగా నిలువాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు కావాల్సిన ఆలోచన, శక్తి సామర్థ్యాలను చెస్ ద్వారా అలవరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా చెస్ బోర్డులను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేదకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఎన్‌ఆర్‌ఐ ఫోరం ప్రతినిధులు సుధీర్, రవిమేరెడ్డి, శ్రీధర్, మదన్‌మోహన్, సంజయ్‌కుమార్, కందిరవి, విమల పాల్గొన్నారు.



# రాష్ట్ర యువ లిఫ్టర్ వైష్ణవికి స్వర్ణం



మన గళం : దావనగెరె (కర్నాటక) వేదికగా జరిగిన 43వ జాతీయ సీనియర్ మహిళల ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర యువ లిఫ్టర్ వైష్ణవి మహేశ్ స్వర్ణ పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన మహిళల 84కిలోల కేటగిరీలో వైష్ణవి.. 555 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. సీనియర్ లిఫ్టర్లకు దీటైన పోటినిస్తూ ముందుకు సాగిన వైష్ణవి.. స్కాట్‌లో 222 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 127కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 205 కిలోల బరువులు ఎత్తి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే విభాగంలో అశ్లేష (552, మహారాష్ట్ర), అస్వతి (460, కేరళ) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

# పాక్ టెస్టు జట్టుకు కోచ్‌గా అజార్



మన గళం : పాకిస్థాన్ క్రికెట్‌లో హెడ్‌కోచ్‌ల మార్పు కొనసాగుతున్నది. ఏడాది క్రితం ఆ జట్టు పరిమిత ఓవర్లకు గ్యారీ కిర్‌స్టెన్, టెస్టులకు జాసన్ గిలెస్పీకి ఆ బాధ్యతలు అప్పజెప్పగా బోర్డుతో పొసగక ఆ ఇద్దరూ తమ పదవుల నుంచి వైదొలిగారు. తాజాగా ఆ ఇద్దరితో పాటే అన్ని ఫార్మాట్లకు అసిస్టెంట్ కోచ్‌గా నియమితుడైన పాక్ మాజీ ఆల్‌రౌండర్ అజార్ మహ్మద్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) టెస్టులకు తాత్కాలిక హెడ్‌కోచ్‌గా నియమించింది.

# కెప్టెన్ కూల్ ధోనీ...




మన గళం : కెప్టెన్ కూల్ అం టే క్రికెట్ అభిమానులకు వెంటనే స్ఫురించే పేరు ధోనీ. మైదానంలో ఎంతో ఒత్తిడి ఉన్నా.. ప్రశాంతంగా తనదైన వ్యూహాలను అమలు చేయడం ధోనీ స్టైల్. ఇప్పుడు ఆ కెప్టెన్... మైదానంలో ఎంతో ఒత్తిడి ఉన్నా.. ప్రశాంతంగా తనదైన వ్యూహాలను అమలు చేయడం ధోనీ స్టైల్. ఇప్పుడు ఆ 'కెప్టెన్ కూల్'నే మహీ ట్రేడ్ మార్క్‌గా మార్చాడు. క్రీడలకు సంబంధించి ట్రైనింగ్, ఇతరత్రా సౌకర్యాల కింద 'కెప్టెన్ కూల్' పేరును రిజిస్టర్ చేశాడు. ఈ నెల 5న ఇందు కోసం దరఖాస్తు చేసుకోగా.. వెంటనే ఆమోదించారు. ఈ నెల 16న ట్రేడ్ మార్క్ జర్నల్‌లో పబ్లిష్ కావడం విశేషం. అయితే, ప్రభా స్కిల్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంతకంటే ముందే 'కెప్టెన్ కూల్' టైటిల్ కోసం దరఖాస్తు చేసినా.. మార్చుకోవాలని సూచించినట్టు సమాచారం.

# నయన శ్రీ పసిడి ధమాకా



మన గళం : డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) వేదికగా జరిగిన 20వ జాతీయ షార్ట్‌ట్రాక్ ఐస్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ స్కేటర్ తాల్లూరి నయన శ్రీ పసిడితో అదరగొట్టింది. సోమవారం ముగిసిన టోర్నీ బాలికల అండర్–19 విభాగంలో 500 మీటర్లు, 1000 మీ., 1500 మీ. విభాగాల్లో నయన శ్రీ మూడు స్వర్ణాలతో మెరిసింది. తద్వారా వరసగా మూడో ఏడాది పసిడి పతకాలు సాధించి హ్యాట్రిక్ పూర్తి చేసింది. అద్భుత ప్రదర్శన కనబరిచిన నయనను.. ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్‌సింగ్, జాతీయ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమితాబ్‌శర్మ అభినందించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310